# వాస్తవం

సోమవారం 24.08.2026

డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



**జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం**

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను



వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

2025-12-27
https://www.vasthavam.com/

**అదుపులేని విమర్శలు**

# అనవసర శపథాలు

**సీఎం నోటి నుంచి ఆ మాటలా?**

2

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొనసాగిస్తుండటం గమనార్హం. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే

కె.ఆర్ ఉన్నమాట

వివరాలకు..

9618616110

8074124190

# వాస్తవం

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

# నిరుపేద కుటుంబానికి వాస్విక్ ఫౌండేషన్ చేయూత



## వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

వాస్తవం : మద్దూరు

మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన జీడికంటి మల్లేశం కుమార్తె శ్రవంతి వివాహం సందర్భంగా వాస్విక్ ఫౌండేషన్ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచింది. పేద కుటుంబానికి చెందిన శ్రవంతి వివాహం జరుగుతున్న విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి స్పందించారు. వివాహానికి అవసరమైన పుస్తె మట్టెలను ఫౌండేషన్ తరఫున అందించాలని నిర్ణయించి, వాటిని ధర్మారం గ్రామంలోని వాస్విక్ ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు ఆదివారం నూతన వధువు శ్రవంతి కుటుంబ సభ్యులను కలిసి పుస్తె మట్టెలను అందజేశారు. నిరుపేద కుటుంబానికి వివాహ సమయంలో అండగా నిలిచి అవసరమైన సామగ్రిని అందజేయడం పట్ల కుటుంబ సభ్యులు ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వాస్విక్ ఫౌండేషన్ సేవలను గ్రామస్తులు అభినందించారు. ఆర్థిక ఇబ్బందులతో వివాహ కార్యక్రమాలు నిర్వహించుకునే కుటుంబాలకు ఇటువంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల కనుకమ్మ లింగయ్య, మాజీ సర్పంచ్ ఊట్ల రవీందర్‌రెడ్డి, ఊట్ల నర్సిరెడ్డి, నాగిళ్ల చంద్రశేఖర్, నాగిళ్ల ప్రభాకర్, మారెళ్ల లక్ష్మారెడ్డి, ఊట్ల కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విలేకరి కన్నుమూత



వాస్తవం : మనోహరాబాద్

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన విలేకరి గొల్ల రమేష్ యాదవ్ గుండెపోటుతో మృతి చెందారు. శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం నిద్రపోయిన ఆయనకు అర్ధరాత్రి సమయంలో గుండెపోటు వచ్చింది.కుటుంబ సభ్యు లు ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలిపారు.రమేష్ యాదవ్‌కు భార్య,కుమార్తె,కుమారుడు ఉన్నారు.గత 15 ఏళ్లుగా ఉమ్మడి మండలంలో వివిధ పత్రికల్లో విలేకరిగా పనిచేశారు.ఆయన మృతితో స్థానిక పాత్రికేయులు,గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్



వాస్తవం : బెజ్జంకి

ఇటీవల బెజ్జంకి మండల కేంద్రంలో పుర్మ పుల్లారెడ్డి మరణించాడు. ఆదివారం మృతుడు కుటుంబ సభ్యులను బెజ్జంకి పిఎసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ,బెజ్జంకి పట్టణ అధ్యక్షులు కత్తి రమేష్, సూర్య ప్రకాశ్ సార్ , మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,వార్డు సభ్యులు ఎలిగే సతీష్, గుభిరె చంద్రం, పుర్మా నారాయణరెడ్డి, కిషన్, ఇస్కిల్ల ఐలయ్య,శంకర్, గుండోని ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాంకీలో కాంగ్రెస్ బీసీ లీడర్ల మీడియా సమావేశం

## కొండా దంపతుల తీరుపై నల్గొండ రమేష్ ఫైర్



వాస్తవం : వరంగల్ ప్రతినిధి

వరంగల్ రాంకీలో మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్ నివాసంలో కాంగ్రెస్ బీసీ లీడర్ల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్గొండ రమేష్ మాట్లాడుతూ, మంత్రి కొండా సురేఖ విధానంతో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతోందని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలు క్షమించరానివి, కొండా దంపతులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీసీలను అడ్డం పెట్టుకుని కొండా దంపతులు రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. బీసీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న ఘనత కొండా దంపతులకే దక్కుతుందని, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నాయకులకు తిరిగే స్వేచ్ఛ కూడా లేదని, తూర్పు నియోజకవర్గాన్ని ఒక అనామకుని చేతిలో పెట్టి నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే బీసీ నినాదాన్ని ఎత్తుకుంటున్నారని, వరంగల్ తూర్పులో రెండవ బీసీ నాయకుడు ఎదిగే పరిస్థితి లేకుండా చేశారని, బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# గ్రేటర్ వరంగల్‌లో బిల్లుల చెల్లింపులో కమీషన్ బాగోతం

## పనులు పూర్తయిన నెలల తరబడి పెండింగ్ లోనే ఫైళ్లు.. ఇస్తేనే బిల్లు అంటున్న వైనం




వాస్తవం : వరంగల్ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారం ప్రశ్నార్థకంగా మారింది. పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్న బిల్లులు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారని, కమీషన్ ఇస్తేనే ఫైల్ కదులుతుందనే పరిస్థితి నెలకొందని కాంట్రాక్టర్ల వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.విశ్వసనీయ సమాచారం ప్రకారం హనుమకొండ జోన్ లో రెండు, మూడు విడతలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లు విడుదలకు సుమారు రూ.5 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతో ఈ వ్యవహారం నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అసలు ప్రొసీడింగ్స్ లేకుండా పనులు చేయించుకుని, ఆ తర్వాత బిల్లుల కోసం వెంపర్లాడేలా చేస్తున్నారని, ఇది ముందస్తుగా పథకం ప్రకారమే జరుగుతోందనే విమర్శలు ఉన్నాయి. ఫైలు ఎక్కడ ఉంది? ఎవరి వద్ద పెండింగ్ లో ఉంది? ఎందుకు ఆపారు? అనే ప్రశ్నలకు సమాధానం లేకుండా పోయింది.కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించే ముందే కమీషన్ ఎంత అనేది ఫిక్స్ చేస్తున్నారని, బిల్లుల వారీగా వాటా మాట్లాడుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో చిన్న కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. పాత బిల్లులను కూడా బయటకు తీసి, వాటి చెల్లింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ పెరుగుతోంది.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, బిల్లుల చెల్లింపు ప్రక్రియలో పారదర్శకత తీసుకురావాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పేద కుటుంబానికి లయన్స్ క్లబ్ చేయూత



వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన జంగని భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి, కోశాధికారి దొంతుల సత్యనారాయణ, పార్థ సారధి రాజు న్యాయవాది, దూబకుంట లక్ష్మయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు గౌరయ్య లు ఆదివారం భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. భద్రమ్మ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆర్థిక సాయంతో పాటు నెలకి సరిపడే నిత్యవసర సరుకులు బియ్యం పంపించేశారు అందించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ భద్రమ్మ కుటుంబాన్ని ఆదుకోవడానికి మనవతా మూర్తులు ముందుకు రావాలని కోరారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఇద్దరు మహిళలు ఒంటరి మహిళలుగా మిగిలారని ఆ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తన సంపాదనలో కొంత భాగం పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు ఖర్చు చేయాలని సూచించారు. పేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం సంతృప్తి ఉంటుందన్నారు..

# మున్నూరు కాపు సత్రం అదనపు గదులు ప్రారంభం



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్యా అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ లు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధి కొండా దేవయ్య, సంఘం ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

వాస్తవం



# ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడమే నా లక్ష్యం :సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్



వాస్తవం : మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని గారకుంటపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ గ్రామంలో ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామంలో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్య, నీటి సమస్య,వీధిలైట్ల సమస్యలను గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి పరిష్కరిస్తున్నారని అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి కుమ్మరి లచ్చయ్య ఇంట్లోకి గత మూడు సంవత్సరాల నుండి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ఆ కుటుంబానికి త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ దృష్టికి తీసుకుపోగానే వెంటనే స్పందించి త్రాగునీటి సమస్యను దగ్గర ఉండి తానే స్వయంగా గ్రామపంచాయతీ కార్మికులతో పైప్ లైన్ తీయించి వెంటనే మరమ్మతులు చేయించి ఆ కుటుంబ ఇంట్లోకి త్రాగునీరు రప్పించడం జరిగిందని సమస్యను వెంటనే పరిష్కరించడంతో ఆ కుటుంబానికి త్రాగునీటి సమస్య తప్పిందని పాలకవర్గంతో కలుపుకొని ప్రజల సమస్యలను తీర్చడం పట్ల సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ ముందుంటున్నాడని గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. అనంతరం సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోనే మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి నా వంతు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు.

## బంగారుమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



వాస్తవం : మేడిపల్లి

బోడుప్పల్‌లో బోనాల ఉత్సవాల సందర్భంగా బంగారుమైసమ్మ అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోడుప్పల్ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బోడుప్పల్ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## దూల్మిట్ట మండల సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి



వాస్తవం : మద్దూరు

దూల్మిట్ట మండల బీజేపీ మండల అధ్యక్షుడు కొండం యాదగిరి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్,మాధవనేని రఘునందన్ రావ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ధూల్మిట్ట మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీల దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు తీసుకునేలా చొరవ చూపాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ధరావత్ బిక్షపతి నాయక్, ధూల్మిట్ట మండల ఉపాధ్యక్షులు మల్లాపురం రమేష్ గౌడ్, భూక్య నరసింహ, ప్రధాన కార్యదర్శి ధరావత్ శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బొల్లు సుధాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఎంఆర్పిఎస్ అన్ని వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తుంది

## దళిత వర్గాల మహిళలు మేల్కొని తమ హక్కులను సాధించుకోవాలి

## గాగిరెడ్డిపల్లె,నవాబుపేట ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నియామకం





వాస్తవం : చిగురుమామిడి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో నేడు ఎస్సీ వర్గీకరణ ఎబిసిడి సాధించుకున్నామని ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జీ కాత మల్లయ్య అన్నారు. శనివారం చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లె,నవాబుపేట గ్రామాల్లో ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల కమిటీలను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ లెక్క ప్రకారం 11 శాతం వాటా వచ్చేది ఉండే అటువంటిది మాదిగలకు 9 శాతం అమలవుతుందన్నారు. ఇంకా రెండు శాతం వచ్చేది ఉందని,దాని కోసం కూడా మంద కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారన్నారు.ఎంఆర్పిఎస్ ఉద్యమ పోరాటంలో మాదిగ సోదరులం అందరం ఐక్యతతో పాల్గొని మన హక్కులు పొందుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.అందులో భాగంగానే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఆర్పిఎస్ జాతీయ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కొత్త కమిటీల నియామకాలు చేపట్టామన్నారు.ఈ ఏడాది వరంగల్ పట్టణంలో నవంబర్ లేదా సెప్టెంబరు నెలలో నిర్వహించే ఎంఆర్పిఎస్ జాతీయ సదస్సుకు జాతీయ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు కొత్త కమిటీల నియామకాలు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు.నేడు అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ,పెన్షన్,ఫీజు రియాంబర్స్మెంట్ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాయంటే అది మంద కృష్ణ మాదిగ పోరాటమే అన్నారు.ఇక దళిత వర్గాల మహిళలపై జరుగుతున్న దాడులు వివక్షపై కూడా మహిళలు మేల్కోవాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారని అన్నారు.దళిత మహిళలు కూడా తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మహిళా విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ గాగిరెడ్డిపల్లె అధ్యక్షుడిగా మంద శ్రీకాంత్ ను నవాబుపేట అధ్యక్షుడిగా బోయిని సతీష్ ను,ఎంఎస్పి నవాబుపేట అధ్యక్షుడిగా బోయిని లక్ష్మణ్,గాగిరెడ్డిపల్లె అధ్యక్షుడిగా మంద తిరుపతి,ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా బోయిని రామ్ చరణ్,ఎంఎంఎస్ నవాబుపేట గ్రామ అధ్యక్షురాలిగా బోయిని సునీతను,ఆయా కమిటీల కార్యవర్గాలను నియమించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడెల్లి సంపత్,సీనియర్ నాయకుడు బోయిని ఆదిమల్లయ్య,మండల నాయకుడు జిల్లాల సదయ్య,ఎంఆర్పిఎస్ నాయకులు బోయిని కొమురయ్య,శరయ్య, వెంకటయ్య,మంద చంద్ర శేఖర్,శ్రీకాంత్, నరేష్,హరీష్,మహిళా నాయకురాళ్లు బోయిని మల్లవ్వ,లచ్చవ్వ, కల్పన,సౌందర్య,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

### ప్రారంభించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వాస్తవం : వరంగల్ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గం శాంతినగర్ లో మందాస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మందా శ్రీనివాస్ ఆధ్వర్యంలో, శ్రీకర హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన ఆయన, వైద్యులను నిర్వాహకులను అభినందించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఎముకలు, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణులైన వైద్యుల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందించడం ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మందాస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ మందా శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, సహకరిస్తున్న శ్రీకర హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బైరి నాగరాజు, కర్నే రవీందర్, వంచనగిరి రాజకుమార్, వంగరి ప్రదీప్ తో పాటు నిర్వాహకులు, వైద్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మనం మారాలి నాటక రచయిత బండి ప్రసాద్‌కు హానరరీ డాక్టరేట్



### హైదరాబాద్‌లో ఘనంగా అవార్డు ప్రదానం

వాస్తవం : జైపూర్

సామాజిక చైతన్యం, మానవ విలువలను తెలిపే 'మనం మారాలి' సామాజిక నాటక రచయిత, జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్థికశాస్త్ర లెక్చరర్ బండి ప్రసాద్ కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఆయన సాహిత్య సేవలను గుర్తిస్తూ తెలంగాణ తెలుగు సంస్కృత సాహిత్య సేవా ట్రస్ట్ లిహానరరీ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసింది. హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ తెలుగు సాంస్కృతిక సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పురస్కారాల కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. సమాజంలో రావాల్సిన మార్పు, సామాజిక బాధ్యతను ప్రధానంగా తీసుకుని తాను 'మనం మారాలి' నాటకాన్ని రచించానని బండి ప్రసాద్ తెలిపారు. తన రచనను ఎంపిక చేసి సంస్థ చాన్సలర్, చైర్మన్ డా. మాచవరం గౌరీశంకర్కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే రచనలు చేస్తానని అన్నారు. ఎం.ఏ. ఎకనామిక్స్, ఎం.ఏ. ఇంగ్లీష్, బి.ఎడ్., పీహెచ్‌డీ అర్హతలు కలిగిన బండి ప్రసాద్ ప్రస్తుతం జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. అవార్డు రావడంతో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, సాహితీవేత్తలు, జిల్లా వాసులు అభినందనలు తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం మంత్రి పొన్నంతోనే సాధ్యం

### డిసిసి ఉపాధ్యక్షుడు గీకుర్ రవీందర్

### హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు సాగు,తాగు నీటికి శాశ్వత పరిష్కారం



వాస్తవం : చిగురుమామిడి

హుస్నాబాద్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్ పనులు మంత్రి పొన్నం ప్రభాకర్ హాయంలోనే పూర్తవుతాయని మాజీ జెడ్పిటిసి,కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షుడు గీకుర్ రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో శిలాఫలకం వేసిన ప్రాజెక్టు 2027కు పూర్తయి హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరుతాయన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాలలో సుమారు 1.06 లక్షల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని,ఈ ప్రాంత ప్రజలకు సాగు నీటికి,త్రాగు నీటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ క్లియరెన్స్ లభించిందని ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు తొలిగి పోయాయన్నారు. కాలువల నిర్మాణ భూసేకరణ కోసం భూ నిర్వాసితులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం సుమారు రూ.259 కోట్లు విడుదల చేసిందన్నారు. అందులో కరీంనగర్ జిల్లాకు రూ. 70 కోట్లు కేటాయించగా ఇప్పటికే రైతుల ఖాతాల్లో పరిహార డబ్బులు జమవుతున్నాయని అన్నా రు. ఇప్పటికే 80 శాతం భూసేకరణ జరిగిందని,మిగిలిన భూ సేకరణను వేగవంతం చేసి,త్వరలోనే పూర్తి స్థాయిలో కాలువ ల పనులకు టెండర్లు పిలవనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. అంతేగాక ఇటీవల ఓ స మావేశములో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవె ల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయందే ఓట్లు అడగబోమని చెప్ప డం ప్రాజెక్ట్ నిర్మాణంపై ఆయనకున్న బాధ్యత,చిత్తశుద్ధికి నిద ర్శనమన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన ఎన్ఎస్యుఐ నాయకుడు నదీం



### శాలువాతో సన్మానం, ఆశీస్సులు

వాస్తవం : జైపూర్

తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మంచిర్యాల జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు, పీఎస్ఆర్ బృంద సభ్యుడు నదీం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ సమక్షంలో మంత్రి కార్యాలయంలో మంత్రి నదీంను శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్, డీసీసీ ఉపాధ్యక్షుడు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి , చెన్నూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు చందుపట్ల పాపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి ముక్త శ్రీనివాస్, జిల్లా నాయకులు అశోక్ తేజ, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఆకారం రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ జైనొద్దీన్ తదితర మండల, జిల్లా నాయకులు పాల్గొని నదీంకు శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త, భార్య దుర్మరణం

### ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

### చికిత్సలకు కరీంనగర్‌లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం వాటిల్లింది. రుద్రంగి మండల కేంద్రానికి మహమ్మద్ సాదుల్లాకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు తమ స్వంత కారులో చందుర్తిలో నిర్వహించే హల్దీ వేడుకకు వస్తుండగా లింగంపేట మార్గమధ్యలో సాదుల్లా నడుపుతున్న బ్రీజా కారు అతి వేగంతో అదుపుతప్పి ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సాదుల్లా(50), అతని భార్య హాసీనా (44) లు దుర్మరణం చెందారు. కారు ప్రమాదంలో ఒక చిన్నారి రిమ్షా (16) తో సహా మరో ఇద్దరు హాసీనా (50), సమీరా (35) లు తీవ్రంగా గాయపడగా, వారిని వెంటనే స్థానికుల సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అయితే వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వైద్యాధికారుల సూచన మేరకు మెరుగైన అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వివాహ వేడుకకు వెళ్తుండగా చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో రుద్రంగి, చందుర్తి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.







వాస్తవం



# భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యత

### శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లపై పర్యవేక్షణ



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను స్వయంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఆలయంలో ఎల్లప్పుడు పారిశుభ్రతను కాపాడాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ భక్తుల వద్ద డబ్బులు అడగకూడదని, తీసుకోకూడదని స్పష్టం చేశారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా సహకరించాలని సూచించారు.ఎస్పీఎఫ్ సిబ్బంది, హోం గార్డులకు కూడా ఈవో ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో మొబైల్ ఫోన్లతో ఫోటోలు, వీడియోలు తీయకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎగ్జిట్ మార్గం ద్వారా ఎవరినీ ఆలయంలోకి అనుమతించరాదని సూచించారు. అలాగే ఆలయంలో ఎవరైనా భక్తుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, లేదా భక్తులకు ఇబ్బందులు కలిగించడం వంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్యూ లైన్ లైన్ లో ఉన్న భక్తులను స్వయంగా కలిసి, వారికి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, మరిన్ని సౌకర్యాలు అవసరమా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లడ్డు ప్రసాదం విక్రయ కౌంటర్‌ను కూడా సందర్శించి సేవల నిర్వహణను పరిశీలించారు. ఆలయంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతు భక్తులకు అందుతున్న సేవలను సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు.

# నేడు ప్రజావాణి : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ సత్య శారద

వాస్తవం : వరంగల్ జిల్లా ప్రతినిధి

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు.జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# సామాజిక సేవకుడు, జర్నలిస్ట్ మర్రి రవికుమార్‌కు గౌరవ డాక్టరేట్

### ఘనంగా సత్కరించిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్



వాస్తవం : ఎల్కతుర్తి

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం భావుపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, జర్నలిస్ట్ మర్రి రవికుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన సమాజానికి అందిస్తున్న నిరంతర సేవలను గుర్తిస్తూ హైదరాబాద్‌కు చెందిన 'తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్', 'తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్స్' సంయుక్తంగా ఆయనకు 'గౌరవ డాక్టరేట్ అవార్డు – 2026' ప్రధానం చేశాయి.తన తల్లిదండ్రులు మర్రి జక్కమ్మ, ఉప్పలయ్యల స్ఫూర్తితో రవికుమార్ స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేదలకు వైద్య సహాయం, అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో పాటు అనాథాశ్రమాలకు, పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నా రు. గతంలో ఆయన చేసిన సేవలకు గానూ రవీంద్రభారతి లో 'జీ సీ ఎస్ వల్లూరి ఫౌండేషన్' వారి ప్రతిష్ఠాత్మక 'బంగారు నంది అవార్డు – 2023' తో పాటు పలు ప్రశంసా పత్రాలను కూడా అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మర్రి రవికుమార్ మాట్లాడుతూ..."చిన్నతనం నుండి తల్లిదండ్రులు నేర్పిన సేవా గుణమే నన్ను ఈ స్థాయికి చేర్చింది. మనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయాలనే వారి మాటలను ఎప్పటికీ మరువలేను. ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ పురస్కారం నాపై మరింత బాధ్యతను పెంచింది. భవిష్యత్తులో మా తల్లిదండ్రుల పేరు మీద ఒక సేవా ట్రస్ట్‌ను ప్రారంభించి, మరింత మంది నిరుపేదలకు సేవ చేయడమే నా లక్ష్యం. నా ప్రతి విజయానికి, సేవా ప్రస్థానానికి నా జీవిత భాగస్వామి మంజుల అందిస్తున్న సహకారమే కారణం" అని తెలిపారు.మర్రి రవికుమార్‌కు గౌరవ డాక్టరేట్ దక్కడం పట్ల భావుపేట గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు జర్నలిస్ట్ మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉచిత వైద్యం తోనే సామాజిక ప్రగతి సాధ్యం




### ప్రజా ఆరోగ్యమే ప్రాధాన్యత

### సర్పంచ్ మల్లారపు జ్యోత్న అరుణ్ కుమార్

వాస్తవం : వీర్నపల్లి

వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హి మాన్వి చిల్డ్రన్ హాస్పిటల్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ను సర్పంచ్ మల్లారపు జ్యోత్న్న అరుణ్ కుమార్ ప్రారంభించారు. భవిష్యత్తు లో మరిన్ని సేవ కార్యక్రమం లు నిర్వహిస్తమని పాలకవర్గం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని సర్పంచ్ మరియు పాలకవర్గం తెలియజేశారు . డాక్టర్ సురేందర్ బాబు చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల నరేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, మహిళలు, పిల్లలు, తల్లీ, తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

### ప్రగతి నగర్‌లో మెగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరం

### 150 మంది రక్తదానం



వాస్తవం : కుత్బుల్లాపూర్

రక్తదానం ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలను కాపాడేందుకు చేసే మహోన్నత సేవ అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు.సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, మదీనాగూడ ఆదిత్య బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న మరొక వ్యక్తికి ప్రాణదానం చేసినట్లేనని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.రక్తదానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఐవీఎఫ్ ప్రగతి నగర్ సభ్యులు చిట్టుమల్ల అజయ్ కుమార్, టీ. సంతోష్ కుమార్, కే. భార్గవ్, వై. సతీష్ కుమార్, పి. సనత్ కుమార్, కే. రాంబాబు, జీ. సప్తగిరి, బి. భరత్ కుమార్, పి. పవన్ కుమార్, ఎస్. మనీష్ కుమార్, టీ. నికేష్ కుమార్, ఎన్. హరికృష్ణ, ఎన్. పూర్ణ చందర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కృష్ణ మంజరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెక్స్ టైల్, పవర్ లూమ్ పరిశ్రమ అభివృద్ధి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

## వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

## పరిశ్రమకు ఉచిత విద్యుత్ అందించాలి

## వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలి



వాస్తవం : సిరిసిల్ల

సిఐటియు టెక్స్ టైల్, పవర్ లూమ్ జాతీయ సమావేశాలు సిరిసిల్లలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభ లో సిఐటియు ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ కరుమల యన్,మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ చెరుపల్లి సీతారాములు లు మాట్లాడుతూ......దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది కార్మికులకు ఉపాధిని కల్పిస్తు ఆదాయాన్ని అందిస్తున్న టెక్స్ టైల్, పవర్ లూమ్ పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు సరిపడా నిధులు కేటాయించకుండా కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తూ మరోవైపు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో పవర్ లూమ్ పరిశ్రమకు ప్రధాన కేంద్రమైన సిరిసిల్లలో కార్మికులకు సంబంధించిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెక్స్ టైల్ , పవర్ లూమ్ పరిశ్రమల అభివృద్ధి కార్మికుల సంక్షేమా నికి కృషి చేయాలని , వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని , పవర్ లూమ్ పరిశ్రమకు 10 హెచ్ పి ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని , వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో సిఐటియు టెక్స్ టైల్ ఆల్ ఇండియా కమిటీ, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని కార్మికులందరు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ , సిఐ టియు ఆల్ ఇండియా టెక్స్ టైల్ కో-ఆర్డినేషన్ కమిటీలోని వివిధ రాష్ట్రాల నాయకులు చంద్రన్, సునీల్ చౌహన్, అశోక న్, పెరుమాళ్, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధా న కార్యదర్శి గంజి మురళి , సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యు లు సోమన్న , సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారె డ్డి , కార్యదర్శి కోడం రమణ, సిఐటియు జిల్లా నాయకులు, పవర్ లూమ్ అనుబంధ యూనియన్ ల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పవర్ లూమ్ అనుబంధ రంగా ల కార్మికులు , ఆసాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కటకం వారి నూతన గృహప్రవేశానికి మంత్రి



వాస్తవం : అందోల్

నూతన గృహప్రవేశానికి మంత్రి దామోదర్ హాజరయ్యారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో కటకం ప్రవీణ్ వారి నూతన గృహప్రవేశ ము ఇటీవల జరిగింది. ఆయన వీళ్లు కాకరాలేకపోయారు. వారి కుటుంబానికి మంత్రికి అవినాభావ సంబంధం ఉన్నందన వీలు చూసుకుని ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నూతన గృహానికి విచ్చేసి తేనెటి విందు స్వీకరించారు. ఆయన వెంట 16వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల శీనుకాంగ్రెస్ నాయకులు జోగిపేట కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యం



## పామెనా భీమ్ భరత్

## చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ ప్రధాన కర్యదర్శి శివ శంకర్ గౌడ్

వాస్తవం : చేవెళ్ల

మొయినాబాద్ మండలం ఎల్కగూడ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో లబ్దిదారులు 1. దామరపల్లి. రాజు నా/0 చంద్రయ్య 2. మాజిదా బేగం ఔ/0 ఒముక్తదిర్ గార్ల గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి పామేన భీమ్ భరత్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పతకం లో బాగంగా ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి కి చేవెళ్ళ నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం మాజీ అధ్యక్షుడు మానయ్య , మండల పార్టీ అధ్యక్షుడు సత్య నారాయణ , బిక్షపతి , చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానురి శివశంకర్ గౌడ్, మినజుద్దీన్ ,అల్తాఫ్ ,కుద్బుద్దిన్ గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరాజ్ విజయ్ కుమార్ , జి . ప్రభాకర్ ,కె.భిక్షపతి గారు,తోలుకట్ట యాద య్య నిసర్ అలీ షమీగారు,ఏ . యాదయ్య సీనియర్ నా యకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఏఐవైఎఫ్ మండల సమితి సమావేశం



వాస్తవం : రాజేంద్రనగర్

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల సమితి సమావేశం రాజేంద్రనగర్ లోని సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది. ఆదివారం జరిగిన ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి. శివకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి, మాజీ యువజన సంఘం నాయకుడు కన్య గారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్, శివకుమార్ మాట్లాడుతూ... దేశాభివృద్ధి అంటే కొంతమంది సంపద పెరగడం కాదని అన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలతో సామాజిక న్యాయం జరిగినప్పుడే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడి విద్య, వైద్యాన్ని హక్కులుగా అమలు చేయడం ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని తెలిపారు. కానీ ప్రస్తుతం దేశంలో అమలవుతున్న ఆర్థిక విధానాలు ప్రజలను దోచి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేర్యూర్చే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రోజురోజుకు సామాన్య ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహాసభలు ఈనెల 29 సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట, యాదాద్రి, భువనగిరి జిల్లాలో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభల్లో ఉపాధి, విద్య, వైద్యం, ప్రజాస్వామ్య హక్కులు, విభజన సమస్యలు, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్, కార్యదర్శి ప్రభాకర్, రాహుల్, సాయి గౌడ్, తరుణ్, పవన్ గౌడ్, సాయి రిత్విక్ గౌడ్, కార్తీక్, నవీన్, సౌరబ్, మహేందర్, జె. ఆనంద్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కన్య గారి లక్ష్మీ, జి. సత్యం, జె. సదానంద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా రాంబాబు



వాస్తవం : అందోల్

ముదిరాజ్ సంఘం జర్నలిస్ట్ సంఘం సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఆకుల రాంబాబు ముదిరాజ్ను నియమించారు. హైదరాబాదులోని బోయగూడా ముదిరాజ్ భవన్ లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం సమావేశం లో సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా జోగిపేట కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఏ రాంబాబును ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ జర్నలిస్టులు హక్కుల కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన నియామకం పై సీనియర్ జర్నలిస్టులు ఢాకూరి రాజేష్, పి సంతోష్ , రాజు,జి సంతోష్ , గొర్ల గాడి కుమార్లు హర్షం వ్యక్తం చేశారు.




# విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

**వాస్తవం : హుస్నాబాద్**

ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం కోసం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఉపాధ్యాయుడు, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గడ్డం లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా విద్యా సదస్సు, ఆత్మీయ అభినందన సభ హుస్నాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాలలను మూసివేయడం ప్రభుత్వం మానుకోవాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యా పరిరక్షణ కమిటీ పక్షాన అన్ని సంఘాలను కలుపుకొని ప్రభుత్వాన్ని ప్రజలే నిలదీసేలా ఉద్యమ కార్యాచరణ చేపడతామని అన్నారు. మరో వక్త డాక్టర్ బి. రామకృష్ణ మాట్లాడుతూ...మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యారంగంలో అనేక సంస్కరణలు రావాలని, నైపుణ్యాలు మరింత మెరుగుపరచాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్య ఉండాలని అన్నారు. సిలబస్ లో లేని అనేక అంశాల వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని, దానికి కేవలం ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య , ప్రధాన కార్యదర్శి టి.



లింగారెడ్డి, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, అధ్యాపక జ్వాల సంపాదకులు గంగాధర్, పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి, నారాయణరెడ్డి, రిటైర్డ్ టీచర్స్ బాధ్యులు చంద్రమౌళి, లింగారెడ్డి,సిరిసిల్ల జిల్లా బాధ్యులు తిరుపతి, పెద్దపల్లి జిల్లా బాధ్యులు సంతోష్ రెడ్డి, జగిత్యాల జిల్లా బాధ్యులు రవీందర్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా బాధ్యులు తిరుపతి, సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. ప్రభాకర్ రెడ్డి, డి. కిష్టయ్య, డీటీఫ్ హుస్నాబాద్ మరియు వివిధ మండలాల బాధ్యులు బి. ప్రభాకర్ రెడ్డి, వి. వెంకట రమణారెడ్డి, సంపత్ రెడ్డి, బి. వి ప్రవీణ్ కుమార్, ఈరియా మల్లయ్య, ఎస్. తిరుపతి రెడ్డి, పి. రాజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గడ్డం లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించారు. డీటీఫ్ నినాదమైన వృత్తి నిబద్ధత – సామాజిక బాధ్యత ను పాటిస్తూ బడికి న్యాయం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ అనంతరం గడ్డం లక్ష్మారెడ్డిని వచ్చినటువంటి ఆత్మీయులు అభినందనలు తెలియజేసుకుంటూ సన్మాన పత్రాన్ని చదివి గడ్డం లక్ష్మారెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో డీపీఎఫ్ సంఘానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

# సామూహిక కుంకుమార్చన



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం, జూబ్లేహిల్స్ నియోజకవర్గం ,శ్రీనగర్ కాలనీ సత్యసాయి నిగమంలో ఆదివారం మహిళా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జూటూరు కీర్తి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాశీకి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు స్వామి అభిషేక్ బ్రాహ్మచారి ఆధ్వర్యంలో ఈ సామూహిక కుంకుమర్చన పూజలు జరిగాయి ఈ కుంకుమార్చన పూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, యువతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి అభిషేక్ ఆశీర్వాదం తీసుకున్నారు కీర్తి రెడ్డి . ఈ సందర్భంగా జూటూరు కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి ఇంత మంది. మహిళలతో కుంకుమార్చ చేయించడం దైవ శంకల్పమే అని అన్నారు. ఈ శ్రావణ మాసంలో మనందరి పూజలు ఫలించాలని ఆశిస్తున్నాను అని అన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వాస్తవం : రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంనికి చెందిన మహమ్మద్ షాదుల్లా, హసీనా రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి భౌతికయానికి ఆదివారం నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ప్రజాప్రతినిధులు, రాజకీయపక్ష నాయకులు, కుల బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయ భూములను పరిరక్షించేంతవరకు పోరాటం కొనసాగుతుంది

## ఆలయ భూముల పరిరక్షణ కమిటీ పిలుపు

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ**

జగద్గిరిగుట్టలో నెలకొన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించినటువంటి 14 ఎకరాల 10 గుంటల భూమి ని కాపాడాలని కోరుతూ నేడు అఖిలపక్షల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో రిలే నిరాహార దీక్షను కొనసాగించడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం గారు ప్రారంభించగా దీక్షలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ జనసేన అధికార ప్రతినిధి సతీష్ బిజెపి నాయకులు మాధవులు టీజేఎస్ నాయకులు ఎర్రవీరన్న కార్మిక నాయకులు దుర్గయ్య లు కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించి దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకునేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అందులో భాగంగానే నేడు నిరాహార దీక్షలో కూర్చున్నామని ఒకవేళ అధికారులు ఇంకా నిర్లక్ష్యం వహిస్తే అధికారులకు వ్యతిరేకంగా పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 12 వారాల్లోనే సర్వే నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ గత నెల రోజుల నుండి ఎమ్మార్వో కు,కలెక్టర్ కు వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ వారు పట్టించుకోకపోవడం హైకోర్టు ఆదేశా



లను లెక్కచేయకపోవడమేనని వచ్చే వారం రోజుల్లో సర్వే నిర్వహించకపోతే హైకోర్టులో వారు దోషులుగా నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ పోరాటంలో కలిసి వచ్చే వారందరినీ కలుపుకొని ప్రజలను చైతన్యవంతం చేసి భూములను కాపాడుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద ప్రజానాట్య మండల అధ్యక్షులు బాబు యువజన కార్యదర్శి వెంకటేష్ ఎం సిపిఐ నాయకులు రవీందర్ గౌడ్ జనసేన నాయకురాలు అనుపమ మహేష్ ఆకుల సతీష్ టీం ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్, పులిబలరామ్ సిపిఐ నాయకులు వెంకటేష్, సోమయ్య, ఇమామ్ జంబు చంద్రయ్య, శ్రావణ్,ఉపేందర్ లతోపాటు జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులపై దాడి అమానుషం : జైపాల్ రెడ్డి

**వాస్తవం : రాజేంద్రనగర్**

సమాజంలో పరిశుభ్రతను కాపాడే పారిశుద్ధ్య కార్మికులపై దాడులు చేయడం అమానుషమని ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధి మైలార్దేవ్ పల్లి డివిజన్ పద్మశాలిపురంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులపై ఆదివారం ఉదయం దాడి జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే జైపాల్ రెడ్డి మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. బాధితులు కృష్ణ, అలివేలమ్మ, వెంకటమ్మ, యాదమ్మ తరఫున దాడి చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి తప్ప కార్మికులను



కొట్టడం సిగ్గుచేటన్నారు. దాడి చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ జి. జాషువా, మహేందర్, సంగీత, రాజు, కార్మికులు సబితా, రాములమ్మ, హుషారాణి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# పుట్టిన ఊర్లో క్యాంపు నిర్వహించడం గొప్ప వరం



డాక్టర్ ప్రణయ్ కుమార్

వాస్తవం : హుస్నాబాద్

పుట్టిన ఊర్లో సేవలు అందించడం గొప్ప వరంగా భావిస్తున్నానని డాక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు. తాను జన్మించిన ప్రాంతమైన హుస్నాబాద్ లో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆర్థో వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ...తాను పుట్టిన ప్రాంతం హుస్నాబాద్ అని హుస్నాబాద్ ప్రాంతంలో ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో దాదాపు 250 మందిని పరీక్షించారు. బీపీ, షుగర్ తో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద్ది సాయికిరణ్,డాక్టర్ శివకృష్ణ, వంశి, రఘుపతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సొల్లేటి శంకరయ్య, కార్యదర్శి గౌరిశెట్టి రాజు, కోశాధికారి బబ్బుల రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు కంభంపాటి సందీప్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు బెజగం బాలకృష్ణయ్య,గీతా మందిరం అధ్యక్షులు నిర్మల లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కాపర్తి సాగర్ పాల్గొన్నారు.

# లక్ష్మణ చందాలో 50వ కుంజర యాత్ర వైద్య శిబిరం

వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలం వడ్యాల్ గ్రామం, నిర్మల్ జిల్లాకు చెందిన డా. విమలాకర్ రెడ్డి తను స్థాపించిన టీమ్ విమలాకర్ ఫౌండేషన్ లో కుంజర యాత్ర పేరుతో తన టీం మరియు కుటుంబం సహాయంతో 2 సంవత్సరాల్లో 23 జిల్లాల్లో 50 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.తను అపోలో హాస్పిటల్, జూబిలీ హిల్స్ లో సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టుగా పనిచేస్తున్నారు. టీమ్ విమలాకర్ ఫౌండేషన్ చేపట్టిన 'కుంజర యాత్ర' ద్వారా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాలు అందిస్తున్నారు.ఇప్పటివరకు 12,186 మందిని స్క్రీనింగ్ చేశారు. మొత్తం 64,410 వైద్య పరీక్షలు నిర్వహించారు 50 ఉచిత వైద్య శిబిరాలు,12,524స్క్రీనింగ్ చేయబడిన ప్రజలు 23 జిల్లాలు కవర్ చేసి,66,321 మొత్తం వైద్య పరీక్షలు207 -- క్యాన్సర్ అనుమానిత కేసులు10,421 వివిధ సాధారణ/నిరపాయ ఆరోగ్య సమస్యలు గుర్తించారు.స్క్రీనింగ్‌లో 201 మందిలో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు/ఫలితాలు గుర్తించబడి, తదుపరి వైద్య పరీక్షలకు సూచించారు. వీటిని నిర్ధారిత క్యాన్సర్ కేసులుగా పరిగణించరాదు; క్యాన్సర్ నిర్ధారణకు అ



వసరమైన తదుపరి పరీక్షలు, బయాప్సీ నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితులు, అవగాహన లేదా వైద్య సేవలకు దూరం కారణంగా ఎవ్వరూ సరైన సమయంలో వైద్య సహాయం పొందకుండా ఉండకూడదు. ముందస్తు గుర్తింపు, అవగాహన మరియు సకాలంలో చికిత్స అందించడమే కుంజర యాత్ర ప్రధాన లక్ష్యం," అని డా. విమలాకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు కుంజర యాత్ర ద్వారా 6.2 కోట్ల విలువగల వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ చందా గ్రామ సర్పంచ్ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా వేణుగోపాలరావు

వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన జనగామ వేణుగోపాలరావును నియమించినట్లు జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు తెలిపారు.ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా నియమించేందుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కేంద్ర మాజీ సెన్సార్ బోర్డ్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం, బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు నూనావత్ మోహన్ నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలందరిని కలుపుకుపోతూ, సమన్వయంతో పనిచేస్తూ బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని జనగామ వేణుగోపాలరావు పేర్కొన్నారు.




